# ఆంధ్రప్రదేశ్‌లో 'తానా' చైతన్య స్రవంతి కార్యక్రమాలు

షికాగో, నవంబర్ 14 : ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆంధ్రప్రదేశ్‌లో ప్రతీ రెండేళ్ళకోసారి 'చైతన్య స్రవంతి' పేరుతో కళా భాషా ప్రోత్సాహకోత్సవాలను నిర్వహిస్తున్నది. అదే విధంగా ఈ ఏడాది ఏలూరు, విజయవాడ, తాళ్ళపాక, హైదరాబాద్‌లలో చైతన్య స్రవంతి నిర్వహించాలని 'తానా' నిర్ణయించింది. డిసెంబర్ 20 నుంచి 27 వరకూ జరిగే ఈ కార్యక్రమాల వివరాలను 'తానా' తాత్కాలిక అధ్యక్షులు జయరామ్ కోమటి ప్రకటించారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ సౌజన్యంతో ఏలూరులో డిసెంబర్ 20, 21వ తేదీలలో జానపద కళా వారోత్సవాలను నిర్వహించనున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలలో దాదాపు 300 మంది జానపద కళాకారుల ప్రదర్శనలు, జానపద కళలపై మేధావుల చర్చలు, సదస్సులు జరుగుతాయి. జానపద కళకు కళాపరంగాను, పరిశోధనాపరంగానూ సేవలందించిన వారికి ఈ కార్యక్రమాలలో ప్రత్యేక పురస్కారాలను అందజేస్తారు.

అనాథ పిల్లలను ఆదుకుని వారికి తగిన విద్య, వైద్య సేవలందించే నిమిత్తం, విజయవాడలో తానా చైల్డ్ రెస్క్యూ సెంటర్ నిర్మించింది. ఈ సెంటర్లో ఉన్న చిన్నారులకు స్ఫూర్తి నింపే ఉద్దేశ్యంతోనూ, వీరి ప్రతిభా పాటవాలను పది మందికీ తెలియజేసే ఉద్దేశ్యంతోను 'తానా' విజయవాడలో 22వ తేదీన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనుంది. అదే రోజు, గొల్లపూడిలో మెగా మెడికల్ క్యాంపును నిర్వహించి అవసరమైన వారికి వైద్యసేవలు అందించనున్నారు.

తెలుగు భాషకు ప్రాచీన భాష హోదా వచ్చిన సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో భారీ అభినందన సభ నిర్వహించనుంది. 27వ తేదీన జరిగే ఈ సభలో, తెలుగు భాషకు విశిష్ట సేవ చేసిన వారికి గిడుగు రామ్మూర్తి పంతులు అవార్డుతో పాటు, 50 వేల రూపాయల నగదు బహుమానాన్ని కూడా అందించనున్నారు. అంతేకాకుండా వికలాంగులైన కళాకారులకు ప్రోత్సాహం అందించడం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు.

అదే విధంగా అన్నమాచార్యుల వారి 600వ జయంతిని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో 24వ తేదీన తాళ్ళపాకలో 'తానా' అన్నమాచార్య సంకీర్తనలు నిర్వహించనున్నది. డిసెంబర్ 20 నుంచి 27 వరకు ఆంధ్రదేశంలో పలు చోట్ల నిర్వహించనున్న ఈ కార్యక్రమాలకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయని 'తానా' కల్చరల్ కమిటీ ప్రతినిధులు గేదెల దాము,

తెలుగు భాషా కోర్సుల అభివృద్ధికి తానా పూర్తి కృషి చేస్తుందని ఆయన అన్నారు. అమెరికాలోని రెండో తరం తెలుగు విద్యార్థులకు ఆస్టిన్ తెలుగు కార్యక్రమం స్ఫూర్తినిస్తోందని. విద్యార్థులకు తెలుగు పట్ల వున్న ఆసక్తిని ఇంకా పెంచడానికి తానా అన్ని విధాలా ముందుకు వస్తుందని ఆయన అన్నారు. సభకి దక్షిణాసియా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ ఇట్టి అబ్రహాం స్వాగతం పలుకుతూ. అతి కొద్ది కాలంలోనే ఆస్టిన్ తెలుగు కార్యక్రమం మంచి పేరు తెచ్చుకుందని , ఈ కార్యక్రమాన్ని ముందుకు కొనసాగించాలని విద్యార్థుల నించి వొత్తిడి పెరుగుతోందని అన్నారు. తెలుగు కార్యక్రమాన్ని ఇంకా విస్తృత ప్రాతిపదిక మీద అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తెలుగు కార్యక్రమం ప్రాధాన్యాన్ని వివరిస్తూ ఆస్టిన్ తెలుగు విద్యార్థులు ఆసక్తికరమయిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు. తెలుగుని ఒక భాష గా మాత్రమే కాకుండా ఒక విస్తారమైన సంస్కృతిగా ఆస్టిన్ తెలుగు కోర్సు అందరికీ ఆకట్టుకుంటోందని. తెలుగు చరిత్ర. సాహిత్యాల మీద తమకి ఆసక్తి పెంచుతోందని విద్యార్థులు వివరించారు. సభకి ముఖ్య అతిధిగా హాజరయిన ఆవుల మంజులత తెలుగు పట్ల అమెరికా విద్యార్థులలో పెరుగుతున్న ఆసక్తి స్ఫూర్తి దాయకంగా వుందని. ఆస్టిన్ తెలుగు కార్యక్రమం అటు ఆంధ్రాలోనూ. ఇటు అమెరికా లోనూ కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని ఆమె అన్నారు. సభకి హాజరయిన ప్రసిద్ధ రచయిత్రి అత్తలూరి విజయలక్ష్మి అమెరికా తెలుగు విద్యార్థులతో కలవడం మంచి అనుభవమని అన్నారు. ఆస్టిన్ నగర తెలుగు ప్రముఖులు యస్ . యస్ . రావు. శానాంటోనియో తెలుగు సంఘం తరపున గోవింద రాజు మాధవ రావు. డాలస్ నుంచి రమణ తదితరులు ఈ సభలో పాల్గొన్నారు.

### తానా తెలుగు అవార్డులు

తెలుగు కోర్సులో ప్రతిభ కనబరిచిన ఉత్తమ విద్యార్థులకు ప్రతి ఏటా తానా అవార్డులు ఇస్తున్నదని. తానా తెలుగు భాష. సంస్కృతులకు మరింత ప్రాధాన్యం ఇచ్చి. కొత్త తరానికి తెలుగు మీద మమకారం పెరిగేలా కృషి చెయ్యడానికి తెలుగు భాషా కోర్సులు పెడ్తున్నామని. టెక్సస లో తెలుగు కి లభించిన ఆదరణ తమకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తోందని ప్రసాద అన్నారు. తెలుగు వారితో పాటు ఇతర భాషల వాళ్ళూ . అమెరికన విద్యార్థులు తెలుగు మీద ఆసక్తి చూపడం ఈ కార్యక్రమం విజయానికి సంకేతమని ఆయన అన్నారు.

### జనవరిలో తెలుగు సినిమా పండగ

టెక్సస కాంపస లో తెలుగు భాష . సంస్కృతుల పై అవగాహన పెంచడానికి వచ్చే జనవరి నెల చివరి వారంలో 'తెలుగు సినిమా పండగ' జరుపుతున్నామని టెక్సస భారతీయ విద్యార్థుల ప్రతినిధులు అనుపమ అట్లూరు. మనోజ్ మిక్కిలినేని. హర్ష ఒరుగంటి. రమ్య ముద్దసాని. దీపికా ముత్యాల చెప్పారు. తెలుగు చరిత్రనీ. సంస్కృతినీ ప్రతిబింబించే పది చలన చిత్రాలని ఈ సందర్భంగా చూపిస్తామని. తెలుగు సినిమా చరిత్ర. ధోరణుల మీద ప్రసంగాలు. చర్చలు నిర్వహిస్తామని వారు చెప్పారు.

## 'తెలుగు భాష భలే తేలిక'

సభకు ముఖ్య అతిథి ఆవుల మంజులత మాట్లాడుతూ, తెలుగు భాష పట్ల అమెరికా విద్యార్థుల్లో పెరుగుతున్న ఆసక్తి స్ఫూర్తిదాయకంగా ఉందని, ఆస్టిన్ వర్సిటీ అమలు చేస్తున్న కార్యక్రమాన్ని అటు ఆంధ్రలోను, ఇటు అమెరికాలోను కొత్త ఉత్సాహం నింపుతోందన్నారు. అమెరికా తెలుగు విద్యార్థులతో కలవడం మంచి అనుభవం అని సభకు హాజరైన ప్రసిద్ధ రచయిత్రి అత్తలూరి విజయలక్ష్మి అన్నారు. ఆస్టిన్ నగర తెలుగు ప్రముఖులు ఎస్.ఎస్.రావు, శానాంటోనియో తెలుగు సంఘం తరఫున గోవిందరాజు మాధవరావు, డాలస్ నుంచి రమణ తదితరులు ఈ సభలో పాల్గొన్నారు.

తానా తెలుగు అవార్డులు :

తెలుగు కోర్సులో ప్రతిభ కనబరిచిన ఉత్తమ విద్యార్థులకు ప్రతి ఏటా తానా సంస్థ అవార్డులు ప్రదానం చేస్తోందని తానా కార్యదర్శి ప్రసాద్ తోటకూర తెలిపారు. తెలుగు భాష, సంస్కృతులకు మరింత ప్రాధాన్యం ఇచ్చి, కొత్త తరానికి తెలుగుభాష మీద అభిరుచి పెరిగేలా కోర్సులు రూపొందిస్తున్నామన్నారు. టెక్సస్‌లో తెలుగు భాషకు లభించిన ఆదరణ తమకు మరింత ఉత్సాహం ఇస్తోందన్నారు. తెలుగువారితో పాటు ఇతర భాషల వారూ, అమెరికన్ విద్యార్థులూ తెలుగు భాష పట్ల ఆసక్తి చూపడం ఈ కార్యక్రమం విజయవంతం అవుతున్నదనడానికి నిదర్శనమని ప్రసాద్ పేర్కొన్నారు.

జనవరిలో తెలుగు సినిమా పండగ :

టెక్సస్ క్యాంపస్‌లో తెలుగు భాష, సంస్కృతులపై అవగాహన పెంచేందుకు వచ్చే జనవరి చివరి వారంలో 'తెలుగు సినిమా పండగ' నిర్వహిస్తున్నట్లు టెక్సస్ భారతీయ విద్యార్థుల ప్రతినిధులు అనుపమ అట్లూరు, మనోజ్ మిక్కిలినేని, హర్ష ఓరుగంటి, రమ్య ముద్దసాని, దీపిక ముత్యాల తెలిపారు. తెలుగు చరిత్రనీ, సంస్కృతినీ ప్రతిబింబించే పది చలనచిత్రాలను ఈ సందర్భంగా ప్రదర్శిస్తామన్నారు. తెలుగు సినిమా చరిత్ర, ధోరణుల మీద ప్రసంగాలు, చర్చలు నిర్వహిస్తామని వారు వెల్లడించారు.